

# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 20 అక్టోబరు 2021 సంపుటి : 03 సంచిక : 67 పేజీలు : 4 వెల : రూ 3-00


## 'కొడుకు చేతకానివాడు.. ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు'

లోకేష్ నాయకత్వాన్ని టీడీపీ నేతలే అంగీకరించడం లేదు

ఓటమిని చంద్రబాబు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



అమరావతి: టీడీపీ నేతలు నోటికి హద్దూ అదుపు లేకుండా మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు చంద్రబాబు, లోకేష్‌కు ప్రజలే సమాధానం చెప్తున్నారు. ఓటమిని చంద్రబాబు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతు న్నార న్నారు. "చంద్రబాబుతో పోలిస్తే జంతువులు కూడా సిగ్గుపడతాయి. కొడుకు చేతకాని వాడని చంద్రబాబు ఫ్రస్టేషన్‌లో ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌కు చంద్రబాబు అసలు పోటీనే కాదు. టీడీపీ నేతలు ఉగ్రవాదులు మాట్లాడే భాష వాడుతున్నారు. సీఎం జగన్ పాలనలో దళారులు లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. కరోనా సంక్షోభంలోనూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆగలేదు. ఏపీ ప్రభుత్వంపై టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లోకేష్ నాయకత్వాన్ని టీడీపీ నేతలే అంగీకరించడం లేదని" సుధాకర్‌బాబు ఎద్దేవా చేశారు.

## లబ్ధి దారుల ఖాతాల్లో వడ్డీ జమచేయనున్న సీఎం జగన్



తాడేపల్లి: 'జగనన్న తోడు' కార్యక్రమంలో భాగంగా లబ్ధి దారుల వడ్డీ సొమ్మును బ్యాంక్ ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేయనున్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి రూ. 16.36 కోట్లు లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేస్తారు. మొదటి విడత జగనన్న తోడు కింద రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన (సెప్టెంబర్ 30లోగా) 4.5 లక్షల మంది చిరువ్యాపారులకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం ఇప్పటి వరకు 9.05 లక్షల మందికి రూ. 950 కోట్ల రుణాలను అందించింది. చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు, హస్తకళా వ్యాపారులు, సంప్రదాయ చేతివృత్తుల కళాకారులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం కింద ప్రతి ఒక్కరికి ఏటా రూ. 10వేల వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. వడ్డీ వ్యాపారుల చెర నుంచి చిరు వ్యాపారులకు ఈ పథకం ద్వారా విముక్తి లభించనుంది. అయితే తీసుకున్న రుణం చెల్లిస్తేనే తిరిగి రుణం తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.

## అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలి: ఎంపీ అవినాష్‌రెడ్డి



వైఎస్సార్ జిల్లా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళిత పక్షపాతి అని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పోరుమామిళ్లలో జరిగిన దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, దళిత వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. దళితులు ఉన్నత చదువులు చదవాలని ప్రత్యేక పథకాలు తెచ్చారన్నారు. "రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా?. రోజుకు ఒకసారి పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచుతున్నారు. విభజన చట్టంలో ఉక్కు ఫ్యాక్టరీ కూడా ఇవ్వలేదు. ఆదినారాయణరెడ్డి దళితులను అవహేళన చేస్తూ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచి మంత్రి పదవి కోసం టీడీపీలో చేరాడు. ఇలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని" ఎంపీ అవినాష్‌రెడ్డి అన్నారు.

## తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తాం: పీతల సుజాత

జంగారెడ్డిగూడెం: మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబుకి నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు నర్సీపట్నం నుండి వచ్చే బదులు అక్కడ గంజాయి సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటే బాగుండేదని మాజీ మంత్రి పీతల




సుజాత అన్నారు. దళిత ఓట్లతో గద్దె నెక్కి నేడు అదే దళితులను సీఎం జగన్ అనగదొక్కుతున్నారని ఆవె ఆరోపించారు. పోలీసులను పంపి దళిత నేతలను బెదిరించలేరన్నారు. ఏపీని డ్రగ్స్ కేంద్రంగా మార్చిన ప్రభుత్వ పెద్దలు సిగ్గుతో తలదించుకోవాలని సూచించారు. నక్కా ఆనంద్ బాబుపై వేధింపు చర్యలు ఆపకపోతే దళితులు అంతా తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని పీతల సుజాత హెచ్చరించారు.

## దళితులంతా సీఎం జగన్‌కు అండగా నిలబడాలి: సురేశ్



వైఎస్సార్ జిల్లా: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. దళితులకు భరోసా, నమ్మకం, గౌరవం కల్పించారు. దళితుడైన నన్ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రిని చేసింది అన్నారు మంత్రి ఆదిమూలపు సురేష్. వైఎస్సార్ కడప జిల్లాలో మంగళవారం జరిగిన దళిత ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సదర్భంగా ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. "దళితుల వెనుకబాటుకు ప్రధాన కారణమైన చదువుపైన సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.. అణిచివేతకు గురైన దళితులకు సమాజంలో సమానత్వం అందించేలా కార్యక్రమాలు తీసుకొస్తున్నారు. దళితులకు ఇంగ్లీష్ మీడియం చదువులు అందిచడానికి కృషి చేస్తున్నారు అని తెలిపారు. "సీఎం జగన్ దళితుల కోసం తీసుకొచ్చిన కార్యక్రమాలు చూసి ప్రతిపక్షాలకు కడుపు మండుతోంది. అందుకే వాటిని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. బడుగు వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రయత్నం. దళితుల కుటుంబాల గుండెల్లో వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారు. దళితులపైన చంద్రబాబుకు చులకన భావన, నీచ దృష్టి ఉంటుంది. అయితే దళితుల ఓట్లు మాత్రం కావాలనే నీచమైన ఆలోచనతో దళితులకు ద్రోహం చేశారు. బీజేపీ నేతలు తమ స్వార్థం కోసం దళితుల ఓటు బ్యాంకు కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారు. దళితులంతా కలిసికట్టుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా నిలబడదాం" అని సురేశ్ పిలుపునిచ్చారు.

## ఆంధ్రుల కలల రాజధాని కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది: రఘురామ



ఢిల్లీ: ఆంధ్రుల కలల రాజధాని కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని ఎంపీ రఘురామకృష్ణరాజు తెలిపారు. అమరావతే ఏకైక రాజధానిగా ఉంటుందన్నారు. ఏపీలో రోడ్లు వేయడానికి కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మూడు రాజధానుల నిర్మాణం సాధ్యంకాదని చెప్పారు. విద్యుత్ కోతలతో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే విశాఖ ప్రజలు అర్థం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికైన సీఎం అర్థం చేసుకుని అమరావతిని రాజధానిగా ప్రకటించాలని సూచించారు.

## నక్కా ఆనందబాబుకు పోలీసులు నోటీసులివ్వడం దారుణం: చినరాజప్ప

అమరావతి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబుకు పోలీసులు నోటీసులు ఇవ్వడం దారుణమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. నిన్న మధ్యాహ్నం మాదకద్రవ్యాలపై ఆనందబాబు మీడియా సమావేశంలో మాట్లాడితే అర్ధరాత్రి పోలీసులు ఆనందబాబు ఇంటికి రావడంపై రాజప్ప మండిపడ్డారు. పోలీసులు నర్సీపట్నం నుంచి



గుంటూరు రావడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అన్నింట్లో ఇంత మెరుపువేగంగా పోలీసులు స్పందిస్తే బాగుండునన్నారు. పక్కనున్న ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు జరుగుతుంటే అక్కడికి వెళ్లే తీరికలేని పోలీసులు... ఆనంద బాబుకు నోటీసులు ఇవ్వడానికి మాత్రం నర్సీపట్నం నుంచి గుంటూరు ఆగమేఘాలమీద వచ్చారని రాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యాచారాలు, దళితులపై దాడులు జరిగితే మాత్రం పోలీసులు స్పందించరని రాజప్ప తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు.

## విజయనగరంలో పండుగ వాతావరణం: మంత్రి వెల్లంపల్లి

విజయనగరం: పైడితల్లి అమ్మవారి ఆశిస్సులు ప్రజలపై ఉండాలని తల్లిని ప్రార్థించినట్లు మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మంగళవారం



ఉదయం ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన పైడితల్లి అమ్మవారిని మంత్రులు బొత్స సత్యనారాయణ, వెల్లంపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని తల్లిని ప్రార్థించాను. కరోనా మహమ్మారి నుండి ప్రజలను కాపాడాలని కోరుకున్నాను. ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలు నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పైడితల్లి అమ్మవారి పండగను



నిర్వహిస్తున్నాము' అని మంత్రి బొత్స అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల కోరిక నెరవేరాలని అమ్మవారిని కోరుకున్నట్లు దేవాదయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. 'పైడితల్లి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది. విజయనగరంలో పండుగ వాతావరణం నెలకొంది. దేవాదాయ శాఖ తరుపున ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి అడ్డంకులు కలగకూడదని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి వెల్లంపల్లి తెలిపారు.

## అమీర్‌బాబు ఇంటి వద్ద వైఎస్సార్‌సీపీ నేతల బైఠాయింపు



వైఎస్సార్ జిల్లా: కడప టీడీపీ నేత అమీర్‌బాబు ఇంటి వద్ద ఉద్రికత్త చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత అమీర్‌బాబు ఇంటి వద్ద వైఎస్సార్‌సీపీ నేతలు బైఠాయించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీ నేతలకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ నేతలు నినాదాలు చేశారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెదేపా అధికార ప్రతినిధి పట్టాభి ఇంటిపై దాడి.. సామగ్రి ధ్వంసం

విజయవాడ: తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి ఇంటిపై దాడి చేశారు. విజయవాడలోని ఆయన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు సామగ్రి ధ్వంసం చేశారు. ఇవాళ ఉదయం పట్టాభి నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వాన్ని ఉద్దేశించి కొన్ని



వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు విశాఖ నర్సీపట్నం పోలీసుల నోటీసులు ఇవ్వడాన్ని తప్పుబడుతూ పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన వాడిన భాషను వ్యతిరేకిస్తూ కొందరు దుండగులు పలు ప్రాంతాల్లో దాడి చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే హిందూపురం, విశాఖపట్నంలో వైకాపా కార్యకర్తలు, నేతలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పార్టీ వర్గాలకు సమాచారం అందుతోంది. దీనిలో భాగంగానే విజయవాడలో ఉన్న పట్టాభి నివాసంలోనూ అరగంట క్రితం కొందరు దుండగులు దాడి చేశారు. పట్టాభి ప్రస్తుతం పార్టీ కార్యాలయంలో ఉన్నట్లు తెలుస్తోంది. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపైనా దాడి జరిగినట్లు తెలుస్తోంది.

## వైఎస్ఆర్ సంక్షేమ పాలనే లక్ష్యంగా పాదయాత్ర: షర్మిల

కడప: తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ సంక్షేమ పాలన లేదని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ (వైతెపా) అధ్యక్షురాలు షర్మిల అన్నారు. కడప జిల్లా ఇడుపులపాయలో వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళి అర్పించిన అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో వైఎస్ఆర్ సంక్షేమ పాలన తీసుకురావడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టనున్నట్టు చెప్పారు. రేపు చేవెళ్ల నుంచి ప్రజాప్రస్థానం పాదయాత్రను షర్మిల ప్రారంభించనున్న విషయం తెలిసిందే. "తెలంగాణలోని ప్రతి పల్లెకు పోతాం..ప్రతి గడపను తడతాం. ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ప్రజల పక్షాన పోరాటం చేస్తాం. తెలంగాణ ప్రజలంతా ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నాను" అని షర్మిల పేర్కొన్నారు.



# సంపాదకీయం

బుధవారం 20 అక్టోబరు 2021

## కరోనాతో 10 కోట్ల మందికి పేదరికం

సగటు జీవికి పేదరికం అడుగడుగునా అడ్డుపడుతోంది. ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సామాజిక సమస్యలలో పేదరికం ఒకటి. ఇది అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన, మానవాళి మనుగడకే పెను సవాలు విసురుతుంది. గత సంవత్సరంలో ప్రపంచాన్ని పట్టిపీడించిన కోవిడ్-19 మహమ్మారి ఫలితంగా 3 కోట్ల 70 లక్షల పైగా మరణాలు సంభవించాయి. ఈ సంక్షోభం పేదరికం, తీవ్ర పేదరికానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాల దశాబ్దాల పురోగతిని తిప్పికొడుతోంది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం కోవిడ్ -19 సంక్షోభం ఫలితంగా 7.1 నుండి 10 కోట్ల మంది ప్రజలు పేదరికంలోకి నెట్టబడ్డారని తెలిపింది. పేదరికం ఇప్పటికే ఎక్కువగా ఉన్న సహారాన్ దేశాల నందు 2021 లో 14.3, 16.3 కోట్ల మధ్య పెరుగుతుందని అంచనా వేసారు. వాస్తవానికి, కోవిడ్-19 ప్రభావం ప్రజలను కష్టాల్లోకి నెట్టింది. వస్తువులు, సేవలకు ప్రాప్యత, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, బలమైన సామాజిక రక్షణ, ఇది కష్టతరం చేస్తుంది. మహమ్మారి వ్యాప్తిని పరిమితం చేయడానికి విధించిన చర్యలు వారిని మరింత పేదరికంలోకి నెట్టాయి. పేదరికంలో ఉన్న చాలా మంది మనుగడ సాగించే అసంఘటిత ఆర్థిక వ్యవస్థ మూసివేయడం దీనికి కారణం. ఈ సమస్య కోట్లాది ప్రజలను కనీస అవసరాలకు దూరం చేస్తూ, పేదరికంలోకి నెట్టింది. పేదరికాన్ని 2030 నాటికి అంతం చేయాలనే ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచ దేశాల కృషి కొంతమేర విజయం సాధించినప్పటికీ, కరోనా మరింత తీవ్రతరం చేసింది. ప్రపంచంలోని చాలా దేశాలు పేదరిక సమస్యతో సతమతమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని పరిశీలిస్తే ఐక్యరాజ్య సమితి ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు లాంటి పది సూచికలతో బహుముఖ పేదరికాన్ని తాజాగా గణించడం జరిగింది. ఈ నివేదిక 75 దేశాలను అధ్యయనం చేయగా 65 దేశాల్లో 2000-2019 మధ్య పేదరికం తగ్గిందని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా 2005-06 మరియు 2015-16 మధ్యకాలంలో బహుముఖ పేదరికం 27.3 కోట్లకు తగ్గిందని పేర్కొన్నది. భారతదేశంలో కూడా గత పదేళ్ల కాలంలో తీవ్రమైన పేదరికం నుంచి బయటపడ్డ వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని పేర్కొన్నడం సానుకూలాంశంగా చెప్పవచ్చు. కానీ, ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనాతో పేదరిక నిర్మూలన కార్యక్రమాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయోననే సంశయాని ఈ అధ్యయనం వ్యక్తం చేసింది. పది దేశాలలో ఇప్పటికే 70 శాతం మంది పిల్లలకు టీకాలు వేయని పరిస్థితి ఉంది. భారత్తో సహా బంగ్లాదేశ్, పాకిస్థాన్, నైజీరియా దేశాలలో 40 శాతం మందికి అత్యంత ముఖ్యమైన డి.టి.పి మూడు టీకాలు వేయలేని స్థితిలో ఉన్నాయని పేర్కొనడమే దీనికి నిదర్శనం. ఆధునిక కాలంలో ఎన్నడూ లేని విధంగా కొవిడ్-19 ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పేదలపై తీవ్ర ప్రభావం చూపిందని , 2021నాటికి ప్రపంచంలో 15 కోట్లమంది తీవ్ర పేదరికానికి గురయ్యే అవకాశముందని ప్రపంచబ్యాంక్ హెచ్చరించింది. కొత్త వ్యాపారాలు, కొత్త రంగాల్లో శ్రమ, నైపుణ్యాలు, ఆవిష్కరణలకు అవకాశాలు కల్పించాలని, కొవిడ్ తర్వాత "విభిన్నమైన ఆర్థిక వ్యవస్థ" కోసం దేశాలు సిద్ధం కావాలని కోరింది. కరోనా మహమ్మారి మహిళలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం, యూఎన్ అభివృద్ధి కార్యక్రమం (యూఎన్డీపీ) వెల్లడించింది. 2021 నాటికి దాదాపు 4.7కోట్ల మంది మహిళలు, బాలికలు తీవ్ర పేదరికంలోకి వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నడం ఆందోళన కలిగిస్తుంది. కరోనా నియంత్రణకు ప్రభుత్వాలు చేపట్టిన చర్యలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో కరోనా కారణంగా చనిపోయే వారి సంఖ్యతో పోలిస్తే కొన్ని వందల రెట్లు అధికంగా పేదరికంలోకి తరలిపోతున్నారు. దీంతో విద్య, వైద్య, ఆరోగ్య, ఆదిత్యం, రవాణా, పర్యాటక తదితర రంగాలలో పనిచేస్తున్న కోట్లాదిమంది ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడింది. ఫలితంగా కుటుంబాల ఆర్థిక పరిస్థితి దిగజారింది. దాని ప్రభావం పెద్దలకంటే చిన్నారులు, పిల్లలపై మరింత తీవ్రంగా పడింది. లింగపరమైన అసమానతలకు దారి తీసింది. భారత్ లో మెజార్టీ మధ్యతరగతి కుటుంబాల్లో ఇంటిపెద్ద సంపాదనే కుటుంబ సభ్యులందరికీ ఆహార సముపార్జనకు సాధనం. ఆయనే ఉపాధి కోల్పోవడంతో పేదలతో పాటు మధ్య తరగతి కుటుంబాలు సైతం ప్రభుత్వ రేషన్తో కాలం గడిపే పరిస్థితి నెలకొంది. చాలా కుటుంబాలు ఆకలి, అర్ధాకలితో పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలతో రోడ్డున పడ్డారు. ఇది వారి ఆహార, ఆరోగ్య రక్షణపై తీవ్ర ప్రభావం చూపింది. మన దేశంలో వలస కార్మికుల సమస్యలు వర్ణనాతీతం అని చెప్పవచ్చు. ప్రస్తుత కరోనా సంక్షోభంలో పేదరికం తగ్గాలంటే వృద్ధిరేటు పెంచడంతోపాటు నవ నూతన సంస్కరణలతో ముందుకు వెళ్లాలి. ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చుకోవాలి. ముఖ్యంగా ప్రజల జీవన ప్రమాణాల పెంపుకై వ్యవసాయం, సామాజిక రంగం, ఉపాధి కల్పన వంటి రంగాలపై పెద్ద ఎత్తున ఖర్చు చేయాలి. అందరికీ సమానంగా విద్య, వైద్య సౌకర్యాలు అందరికీ అందుబాటులో ఉండే వాతావరణం సృష్టించాలి. లింగ భేదం లేకుండా మహిళలకు ఆర్థిక రక్షణ కల్పించే ప్రత్యేక విధానాలను తీసుకురావాలని, వారికి ఆర్థిక స్వావలంభన కల్పించాలి.

## కోటియా కొట్లాటకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

విజయనగరం, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)ఆంధ్రా -ఒడిషా బోర్డర్‌లో కొటియా కొట్లాట రోజు రోజుకు హీటెక్కుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట్లో ఓటు రాజకీయం మరింత ఆజ్యం పోస్తోంది. ఓటు కోసం ఒడిశా నేతలు సరిహద్దు పల్లెల బాట పట్టారు. ఏ వూళ్లో కాలుపెట్టినా కొట్లాట సీన్‌మనం మనం బరంపురం అంటూ సరిహద్దు గ్రామాల్లో పర్యటిస్తోన్న ఒడిశా లీడర్లకు పల్లెలు చుక్కలు చూపిస్తున్నాయి. ఆంధ్రా ఒడిశా బోర్డర్ లోని వివాదాస్పద కొటియా గ్రామాల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.. ఒడిశా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొటియా గ్రామాల్లో పర్యటిస్తున్న ఒడిస్సా ప్రజాప్రతినిధులను గ్రామాల్లోకి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు కొటియా గ్రామాల ప్రజలు.. ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో కొటియా ప్రజలు పాల్గొనేలా చూడాలని ఒడిస్సా ప్రజాప్రతినిధులు పట్టుబట్టడంతో కొటియాలో మరోసారి యుద్ధ వాతావరణం నెలకొంది..ఆంధ్ర, ఒడిస్సా రాష్ట్రాల మధ్య దశాబ్దాల పాటు వివాదంగా ఉన్న కొటియా గ్రామాల్లో.. కొద్ది నెలలుగా నువ్వా నేను అంటూ ఏపీ, ఒడిస్సాల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతుంటే కొటియా గ్రామాల ప్రజలు మాత్రం ఇరు రాష్ట్రాల పథకాలు, ప్రయోజనాలు పొందుతూ వస్తున్నారు. ఈ గ్రామాలను తమ హస్తగతం చేసుకునేందుకు ఒడిస్సా మాస్టర్ ప్లాన్ వేసింది. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. కొటియా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా సుప్రీంకోర్టు స్టేటస్ కో ఇచ్చినప్పటికీ.. ఒడిసా మాత్రం ఆదేశాలను ఏమాత్రం పట్టనట్టు వ్యవహరించింది. ఒడిస్సా ప్రభుత్వానికి అడ్డుకట్ట వేసేందుకు.. ఏపీ కూడా మాస్టర్ ప్లాన్ వేసింది. రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలను కొటియా గ్రామాల్లో అమలు చేయడమే కాకుండా.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో తెలుగులో బోర్డులు పెట్టి సంచలనం రేపింది. అంతే కాకుండా ఐటీడీఏ పీవో కూర్మనాథ్.. కొటియా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి బాగోగులు తెలుసుకుంటున్నారు. వీటికి ఆకర్షితులైన కొటియాలోని కొన్ని గ్రామాలు ఏపీకి దగ్గరవుతున్నాయి. కొటియాలోని పగులు చెన్నూరు, పట్టు చెన్నూరుతో పాటు సుమారు పది గ్రామాల ప్రజలు పగులుచెన్నూరు వద్ద సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఏపీ పథకాలే బాగున్నాయనీ.. మన రాష్ట్రంతోనే కొనసాగాలని ఆ గ్రామాలు నిర్ణయించుకున్నాయి. మరో రెండు నెలల్లో ఒడిస్సాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా ఒప్పందం చేసుకున్నారు. అంతే కాకుండా ఎవరూ బెదిరింపులకు లొంగకుండా ఉండాలని, ఒడిస్సా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ఏవీ తీసుకోకుండా తిరస్కరించాలని కూడా తీర్మానం జరిగింది. స్థానికులు ఏర్పాటు చేసుకున్న సభకు.. పార్వతీపురం ఐటిడిఎ పీవో కూర్మనాద్ కూడా చేరుకున్నారు. ఈ పరిస్థితులు ఒడిశాకి మింగుడు పడటం లేదు. వెంటనే ఒడిస్సాకు చెందిన స్థానిక పొట్టంగి ఎమ్మెల్యే ప్రితంపాడి.. తన అనుచరులతో అక్కడకు చేరుకుని హడావుడి చేశారు. కొటియా గ్రామాల్లో ఏపీ అధికారులకు ఏం పని అంటూ ఘర్షణకు దిగారు ఎమ్మెల్యే అనుచరులు.

ఒడిస్సాకు సంబంధించిన గ్రామాల్లో ఏపీ అధికారులకు ఏం పని అంటూ నిలదీశారు. పీవో కూర్మనాద్ ఎలాంటి సెక్యూరిటీ లేకుండా వెళ్లటంతో ఒకానొక సమయంలో పరిస్థితి చేయిదాటింది. ఒడిస్సా పొట్టంగి ఎమ్మెల్యే అనుచరులు.. పీవో కూర్మనాథ్ పై గొడవకు దిగారు. అయితే పరిస్థితి గమనించిన స్థానిక గ్రామాల ప్రజలు.. పీవో కూర్మనాథ్‌కు అండగా నిలిచారు. ఎమ్మెల్యే ప్రితంపాడిపై విరుచుకుపడ్డారు. మేము ఆంధ్రాలోనే ఉంటామని, తమ గ్రామాలు ఏపీలో ఉంటాయనీ.. కాదనడానికి మీరెవరని ప్రశ్నిస్తూ.. ప్రితంపాడికి రివర్స్ కౌంటర్ ఇచ్చారు స్థానికులు. ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఒడిస్సా స్థానిక సెల్ టవర్స్ నుంచి నెట్ వర్క్ నిలిపివేసింది. సుమారు మూడు రోజుల పాటు నెట్ వర్క్ లేక నానా అవస్థలు పడ్డారు కొటియా గ్రామాల ప్రజలు. స్థానికులు తీవ్రంగా మండి పడటంతో.. చేసేది లేక నెట్ వర్క్ పునరుద్ధరించారు అధికారులు. ఇక కొటియాలో జరుగుతున్న పరిణామాలపై సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర స్పందించారు. స్నేహపూర్వక వాతావరణంతో ఏపీ ముందుకు వెళుతుంటే.. ఒడిస్సా మాత్రం కవ్వింపులకు దిగుతుందని మండిపడ్డారాయన. ఇప్పటికైనా చర్చించి సమస్య పరిష్కరించుకోవడానికి సహకరించాలని కోరారు ఎమ్మెల్యే. ఓట్ల కోసం ఒడిస్సా రాజకీయ నాయకులు తమను కలిస్తే సహించేది లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ప్రస్తుత్తానికి కొటియా గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

## పాపం.. వ్రతం చెడ్డా... ఫలితం రావడం లేదే

విజయవాడ, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)సాధారణ ఎన్నికలు అయ్యి అవగానే టీడీపీలో ఓ వెలుగు వెలిన రాజ్యసభ సభ్యులు సుజనా చౌదరి, సిఎం రమేష్, టి.జి. వెంకటేష్ బీజేపీలో చేరిపోయారు. బీజేపీ వాళ్లతో ఏం ఒప్పందం చేసుకుందో? లేక వాళ్లే బీజేపీతో ఒప్పందం చేసుకున్నారో కానీ? కండువాలు కప్పేసుకోవడం జరిగిపోయింది. ఈ ముగ్గురూ వారి సొంత అవసరాల కోసమే పార్టీలో షెల్టర్ తీసుకున్నారని వారి చేరికను.. వాళ్లను వ్యతిరేకిస్తూనే ఉంది బీజేపీలోని ఓ వర్గం. మొదట్లో మేమంటేనే బీజేపీ? బీజేపీ అంటేనే మేమే అన్నట్టు కలిసిమెలిసిపోయిన ఆ ముగ్గురు తర్వాతర్వాత అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలనే విషయంలో సుజనా చౌదరి గట్టిపట్టుదలతో ఉండేవారు. కానీ బీజేపీ దానికి అటూ ఇటూగా ఉండేది. ఆయన ఒకటి మాట్లాడితే జీవీఎల్ లాంటి వాళ్లు ఆయనకు వ్యతిరేకంగా మరొకటి మాట్లాడేవారు. దీంతో గ్యాప్ పెరిగింది. సీఎం రమేష్, టీజీలదీ అదే పరిస్థితి. కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు కూడా వారికి అందడం లేదట. వాళ్లపై అంతర్గతంగా తప్ప? బహిరంగంగా ఇప్పటి వరకు నేతలెవరూ మాట్లాడలేదు. ఏపీ బీజేపీ కో ఇంఛార్జ్ సునీల్ దేవధర్ ఈ మధ్య ఈ గుప్పెట విప్పేశారు. ఓ ముగ్గరు నేతలు పార్టీని పార్కింగ్‌లా వాడేస్తున్నారని నేతల సమావేశంలో అనేశారట. అంతేకాదు.. వారి కార్లకు పంక్చర్ చేసి ఇక్కడ నుంచి కదలకుండా చేసేస్తాం అని ఘాటు వ్యాఖ్యలు చేశారట. ఆ వెంటనే ఆ సమాచారం ఆ ముగ్గురికి వెళ్లడం? దాని మీద వాళ్లు ఎంక్వైరీ చేసుకోవడం జరిగిపోయాయట. పార్టీ కోసం పార్టీలో చేరితే మమ్మల్ని అలా అని అవమానిస్తారా? అంటూ ఢిల్లీకి ఫిర్యాదులు చేశారట.

హైకమాండ్ నుంచి ఎలాంటి స్పందన వచ్చిందో తెలియదు కానీ? ఆ ముగ్గురికి పార్టీతో మరింత గ్యాప్ పెంచేశారు దేవధర్. దేవధర్ వ్యాఖ్యలపై ఎంపీలు చేసిన కంప్లైంట్‌ను హైకమాండ్ ఎలా చూస్తుందో చూడాలి. పార్టీ కూడా దేవధర్ అభిప్రాయంతో ఏకీభవిస్తోందా? లేక ఆయన్నే తప్పుపడుతుందా? అనేది తేలితే?. ఎవరి ప్రయార్టీ ఏంటో తెలిపిసోతుంది. ఒకవేళ హైకమాండ్ ఎంపీల ఫిర్యాదును పట్టించుకోకుంటే? ఢిల్లీ వాళ్లు కూడా పార్కింగ్ ఫీలింగ్ తోనే ఉన్నట్టేనట.

## సైదాపురం రెవెన్యూ శాఖలో రాజ్యమేలుతున్న లంచాలు

నెల్లూరు అక్టోబరు 19నెల్లూరు జిల్ల, సైదాపురం మండలం రెవెన్యూ శాఖలో లంచాధికారులు రాజ్యమేలుతున్నారు. రాజకీయ పార్టీ నాయకుల అండతో పేద వృద్ధురాలు పొలంలో దారి కోసం దౌర్జన్యం జరిగింది. వోల్టా చట్టాలు ఎక్కడా అమలు పరచరు కానీ , వృద్ధురాలు పొలానికి నీరు వెళ్ళే బోరు అడ్డువచ్చింది అధికారులకా? లేక చోటా నాయకులకా? అంటున్న పేద వృద్ధురాలు రమణమ్మ ఆవేదన వ్యక్తం చేస్తుంది. రమణమ్మ పొలంలో నుండి పోవడానికి తూర్పు పూండ్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రామసాగరం గ్రామంలోనిసర్వే నెంబర్ 56- బిలో పర్చూరు రమణమ్మ అనే వృద్ధురాలు తన పొలంలో నిమ్మ చెట్లు వేసుకుని సాగు చేసుకుంటుంది. వ్యవసాయ సాగు కోసం ఆ పొలంలో ఎన్ని బోర్లు వేసినా పడక పోవడంతో , ఆమె పొలానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిలో బోరు వేసుకోగా అక్కడ నీళ్ళు పడడంతో స్థానికులైన శివుడు తిరిపాలు, పర్చూరు వెంకటాద్రి అనే వైసీపీ పార్టీ కి చెందిన నాయకులు అవసరం లేక పోయినా అధికారులు అండతో

**కక్ష పూరిత కోణంలో బలవంతులు అండగా అధికారులు**

**వృద్ధురాలి మీద బలవంతులు దౌర్జన్యం**

బోర్ వేసుకున్న ప్రభుత్వ భూమిలో దౌర్జన్యం చేయబోగా అడ్డు వచ్చిన వృద్ధురాలిని పక్కకు తోసేసి దారి తీస్తున్నారని వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై స్థానిక మండల రెవెన్యూ అధికారులు విచారించి న్యాయం చేయాలని అధికారులను వేడుకుంది. స్థానిక మండల ప్రజల సమాచారం మేరకుఇప్పటికే సైదాపురం రెవెన్యూ లో విచ్చల విడిగా లంచాలు తీసుకుంటున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చట్ట ప్రకారం కాకుండా కొంచెం మానవతా దృక్పథంతో దృష్టి సారించి, పచ్చని పొలాల లోకి వెళ్ళే రమణమ్మ అవ్వ నీటి బోరును అలానే ఉంచాలని ప్రాధేయపడుతుంది. అధికారులు వీలుంటే రైతులను కాపాడండి , లేకుంటే వేదించొద్దు అని అని తన ఆవేదన వ్యక్తపరిచారు. జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు స్పందించి సైదాపురం రెవెన్యూ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై దృష్టి సారించి, నిరుపేద రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బద్వేల్ లో బలం పెంచుకుంటున్న బిజెపి, కాంగ్రెస్



బద్వేల్ అక్టోబరు 19, (న్యూస్ పల్స్)ఉప ఎన్నికల పోలింగ్కు కేవలం పదిరోజుల మాత్రమే ఉంది పోలింగుకు సమయం తక్కువగా ఉండడంతో కాంగ్రెస్ బిజెపి పార్టీలు తమ ప్రచారం మరింత ముమ్మరం చేశాయి ఇప్పటికే వైకాపా తరపున రాష్ట్ర మంత్రులతో పాటు కడప అనంతపురం చిత్తూరు నెల్లూరు జిల్లాలకు చెందిన వైకాపా ఎమ్మెల్యేలు ఆ పార్టీ ముఖ్య నేతలు గత 20 రోజులుగా బద్వేలులో మకాం వేసి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు ఈ నేపథ్యంలో బిజెపి అభ్యర్థి సురేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కమలమ్మ తరపున ఆయా పార్టీల అగ్రనేతలు గత మూడు రోజులుగా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎడతెరిపి లేకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు వారు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుంది ఒక విధంగా చెప్పాలంటే వైకాపాకు కాంగ్రెస్ బిజెపి పార్టీలు గట్టి పోటీ ఇస్తున్నాయి బిజెపి కాంగ్రెస్ పార్టీల ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ నేతలతో మంతనాలు చేస్తున్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆ పార్టీ ఎంపీ రమేష్ మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి దేశం నాయకులతో టచ్ లో ఉన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపికి మద్దతు ఇస్తున్నారని ఇప్పటికే ఆ పార్టీ మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి బహిరంగంగా చెప్పడం జరిగింది పోలింగ్ తేదీ దగ్గర పడడంతో మూడు పార్టీలు ఎన్నికల ప్రచార జోరు పెంచాయి ఉప ఎన్నికల్లో త్రిముఖ పోరు రసవత్తరంగా ఉంది ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు పార్టీలు జన సమీకరణకు నానా తంటాలు పడుతున్నాయి వైకాపా నాయకులు తమ వెంట ఎక్కువ జనాన్ని తీసుకు వెళ్లేందుకు అనేక ప్రయాసలు పడుతున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమలమ్మ కుటుంబ సమేతంగా ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వల్లి నాయకత్వంలో ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుంది పిసిసి అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ ఏడు మండలాలను పర్యవేక్షిస్తున్నారు కాంగ్రెస్ అభ్యర్థి కమలమ్మ ఆమె భర్త పి సి సి ఉపాధ్యక్షుడు ప్రభాకర్ కుమారుడు కమల్ ప్రభాస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు ఇప్పటికే కమలమ్మ బద్వేలు పోరుమామిళ్ల కలసపాడు కాశి నాయన మండలాల్లో ప్రచారం చేశారు కొన్నిచోట్ల కమలమ్మ కు మద్దతుగా ప్రభాకర్ కమల్ ప్రభాస్ పార్టీ నాయకులను కార్యకర్తలను వెంటబెట్టుకొని ప్రచారం చేస్తున్నారు 2019 ఎన్నికల్లో బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థిగా కమల్ ప్రభాస్ పోటీ చేయడం జరిగింది పద్యాలు బద్వేలు ఉప ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పోటీలో లేకపోవడంతో వారి ఓట్లను తమ వైపు తిప్పుకోవడానికి బిజెపి నేతలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు ఇందులో భాగంగా కాశి నాయన మండలానికి చెందిన తెలుగుదేశం నాయకుడు కర్నాటి వెంకట్ రెడ్డి తో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఎంపీ రమేష్ మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి చర్చలు జరిపారు దీనిపై పార్టీ పెద్దలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని తెలుగుదేశం నాయకుడు వెంకట్ రెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది ఇతర మండలాలకు చెందిన తెలుగుదేశం నాయకులతో బిజెపి అగ్ర నాయకులు ఫోన్ల ద్వారా మంతనాలు చేస్తున్నట్లు సమాచారం ఇప్పటికే కాశినాయన మండలం లో వైకాపా అసమ్మతి నేతలు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు బి.కోడూరు మండలాలకు చెందిన వైకాపా ముఖ్య నాయకుడు ఒకరు బిజెపిలో చేరేందుకు చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చే అవకాశం ఉంది ఉప ఎన్నికల్లో వైకాపా బిజెపి కాంగ్రెస్ పార్టీలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నాయి ఈ మూడు పార్టీలు ఒకపక్క ప్రచారాలు చేస్తూనే మరోపక్క తెరవెనుక పకడ్బందీ వ్యూహాలు చేస్తున్నాయి పోరుమామిళ్ల మండలంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆ పార్టీ ముఖ్య నేతలు మంగళవారం ఉద్ధృతంగా ఎన్నికల ప్రచారం చేశారు

## ఎమ్మెల్సీల కోసం పోటా పోటీ

విజయవాడ, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)వైసీపీ అధినేత జగన్ కు చేతినిండా పని పడింది. త్వరలో మొత్తం 14 ఎమ్మెల్సీ పదవులు ఖాళీకానున్నాయి. ఈ పధ్నాలుగు ఎమ్మెల్సీ స్థానాలను వైసీపీయే గెలుచుకుంటుంది. ఇందులో 11 స్థానాలు స్థానిక సంస్థల కోటా కింద ఎన్నిక కావా?ల్సి ఉండగా, మూడు ఎమ్మెల్యే కోటాలో ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు మొన్నటి వరకూ జరగకపోవడం, కోవిడ్ కారణంగా ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాయి. ఏకపక్షంగా వైసీపీ విజయం సాధించింది. దాదాపు అన్ని కార్పొరేషన్లను, మున్సిపాలిటీలను వైసీపీ గెలుచుకుంది. తాడిపత్రిలో మాత్రమే టీడీపీ గెలిచింది. ఇక పరిషత్ ఎన్నికల్లో టీడీపీ పక్కకు తప్పుకుంది. కొన్ని చోట్ల పోట ?చేసినా అది నామమాత్రమే. స్థానిక సంస్థలలో దాదాపు 90 శాతం వైసీపీ యే దక్కించుకుంది. దీంతో 11 ఎమ్మెల్సీ స్థానాలు వైసీపీకే దక్కనున్నాయి. ఇక ఎమ్మెల్యే కోటాలో వైసీపీ సభ్యుల ఆధారంగా మూడు స్థానాలను ఆ పార్టీయే దక్కించుకుంటుంది. ఇక్కడ టీడీపీ పోటీ కూడా పెట్టే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో 14 మందిని జగన్ ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే ఎప్పటిలాగానే జగన్ సామాజిక సమీకరణాల ఆధారంగా ఎమ్మెల్సీలను ఎంపిక చేస్తారంటున్నారు. పార్టీ కోసం తొలి నుంచి కష్టపడిన వారితో పాటు వచ్చే ఎన్నికలకు పార్టీకి ఉపయోగపడే వారు కూడా ఈ జాబితాలో చోటు చేసుకునే అవకాశముంది. ప్రధానంగా ఎమ్మెల్యే కోటా కింద ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి నేతల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ 14 మంది ఎమ్మెల్సీలలో కాపు సామాజికవర్గంతో పాటు బీసీలకు కూడా ఎక్కువ మందికి అవకాశం దక్కనుందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. 14 ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అవుతుండటంతో ఎంతోమంది ఆశలు పెట్టుకున్నారు. జగన్ ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## టార్గెట్ పోలవరం


ఏలూరు, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)పోలవరం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయి. అయితే జగన్ నిర్దేశించిన ప్రకారం పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది కల్లా పూర్తి చేస్తారా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు జగన్ సమీక్ష చేస్తున్నా మెఘా ఇంజినీరింగ్ కంపెనీ సమర్థతపై నమ్మకంతో జగన్ ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారబోతుంది. అందుకే జగన్ ఈ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయాలని భావిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ఇప్పటిది కాదు. జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించింది. అప్పటి నుంచి పనులు నత్తనడకనే నడుస్తున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 70 శాతం పనులు పూర్తయ్యాయని చెబుతున్నారు. కానీ అదంతా ఒట్టిదేనని ప్రస్తుతం అధికార పార్టీ చెబుతుంది. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయవకపోవడం వల్లనే చంద్రబాబుకు గత ఎన్నికల్లో చేదు ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు జగన్ ముందున్న టాస్క్ కూడా అదే. 2022 నాటికి



పోలవరం పూర్తి చేస్తానని జగన్ చెబుతున్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు ప్రాజెక్టు నుంచి నీళ్లు అందిస్తానని కూడా జగన్ హామీ ఇచ్చారు. కాఫర్ డ్యాం పనులు పూర్తి చేసిన వెంటనే ఖరీఫ్ సీజన్ కు నీళ్లందించాలన్నది జగన్ లక్ష్యం. అయితే ఈ పనులు అప్పటి వరకూ పూర్తవుతాయా? లేదా? అన్నదే ప్రశ్న. పనులు వేగవంతంగా జరుగుతున్నా నిధుల సమస్య వెంటాడుతుంది. కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం, ప్రతి దానికి కొర్రీలు పెడుతుండటంతో కాలమంతా ఢిల్లీకి వివరణ ఇవ్వడానికే సరిపోతుంది. దీంతో ప్రత్యేకంగా పోలవరం ప్రాజెక్టు ఫైళ్ల క్లియరెన్స్ కోసం ప్రత్యేక బృందాలను ప్రభుత్వం నియమించాల్సి వస్తుంది. అయినా ఏదో ఒక సాకుతో బిల్లులను చెల్లించకుండా వాయిదా వేస్తున్నారు. దీంతో పోలవరం ప్రాజెక్టు పనులు జగన్ అనుకున్న సమయానికి పూర్తవుతాయా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

## కమలానికి ఆశలు లేవే

గుంటూరు, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ లో ఇక ఎదగలేదన్న విషయాన్ని పార్టీ కేంద్ర నాయకత్వం కూడా గుర్తించినట్లుంది. అందుకే పెద్దగా పట్టించుకోవడం లేదు. తిరుపతి ఉప ఎన్నిక సందర్భం?గా వచ్చిన నడ్డా ఇక్కడి నాయకత్వం, సమన్వయ లేమిపై అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే రెండు ప్రాంతీయ పార్టీల మధ్య తాము ఎదగలేమని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చినట్లుంది. అందుకే ఏపీ నేతలకు ప్రయారిటీ లేదు. భారతీయ జనతా పార్టీ రెండోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ నుంచి అసలు ప్రాతినిధ్యమే లేదు. ఒక్కరికి కూడా మంత్రి పదవులు ఇవ్వలేదు. ఇక్కడ నోటా కంటే తక్కువ ఓట్లు రావడం ఒక కారణం కాగా, ఎవరూ గెలవకపోవడం కూడా మరో కారణమని నేతలు సర్ది చెప్పుకుంటున్నారు. కానీ కేంద్ర నాయకత్వం ఇవ్వదలచుకుంటే రాజ్యసభ సభ్యులుగా ఉన్న జీవీఎల్ నరసింహారావుకు ఇవ్వొచ్చు. అదే సమయంలో రాజ్యసభ పదవిని ఇచ్చి పురంధ్రీశ్వరి లాంటి వారికి మంత్రి పదవి ఇవ్వొచ్చు. కానీ రెండోసారి అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా తెలంగాణకు కీలక మంత్రి పదవి కట్టబెట్టిన బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీపై చిన్న చూపు చూస్తుంది. ఒక్క కంభంపాటి హరిబాబును గవర్నర్ పదవికి ఎంపిక చేయడం మినహా ఏపీ బీజేపీ నేతలకు పదవి దక్కింది ఏదీ లేదు. ఇది పార్టీలో చర్చనీయాంశమైంది. చరిష్మా నేతలకు ఏపీలో కొదవలేదు. అనేక మంది నేతలున్నా వారిని పక్కన పెట్టింది. జాతీయ కార్యవర్గంలోనూ తెలంగాణ నేతలను ఎక్కువ సంఖ్యలో తీసుకుంది. బీజేపీ ఇటీవల ప్రకటించిన జాతీయ కార్యవర్గంలోనూ ఏపీ?కి ఒక్క పదవి దక్కింది. మాజీ పార్టీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణను మాత్రమే జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. జీవీఎల్ నరసింహారావును జాతీయ అధికార ప్రతినిధి పదవి నుంచి తప్పించారు. భవిష్యత్ లోనూ ఏపీ బీజేపీ నేతలకు పదవులు దక్కడం కష్టమే. వచ్చే లోక్ సభ ఎన్నికల్లోనూ ఏపీ నుంచి సీట్లు వస్తాయన్న నమ్మకం లేకపోవడం వల్లనే కేంద్ర నాయకత్వం ఏపీ బీజేపీ నేతలను పూర్తిగా పక్కన పెట్టేసిందంటున్నారు.



# రఘురామకు ఫ్లాట్ ఫాం దొరికినట్టేనా

ఏలూరు, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)రఘురామకృష్ణంరాజు?. వైసీపీ తరుపున ఎంపీగా గెలిచి?.అదే పార్టీకి పెద్ద ప్రతిపక్షం మాదిరిగా తయారయ్యారు. అసలు గెలిచిన కొన్ని రోజుల నుంచే జగన్ ప్రభుత్వంపై విమర్శల వర్షం గుప్పించడం మొదలుపెట్టారు. ప్రతిపక్షాల కంటే ఎక్కువగా రఘురామ, జగన్‌ని టార్గెట్ చేశారు. అయితే వైసీపీ, రఘురామల మధ్య ఎలాంటి వార్ జరుగుతుందో కూడా తెలిసిందే. రఘురామ వెనుక చంద్రబాబు ఉన్నారని వైసీపీ ఆరోపిస్తూనే ఉంది.సరే రఘురామ–వైసీపీల మధ్య జరిగే వార్‌ని పక్కనబెడితే?.నెక్స్ట్ రఘురామ రాజకీయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. నెక్స్ట్ ఆయన వైసీపీ నుంచి పోటీ చేయడం జరిగే పని కాదు?. అది క్లియర్. మరి రఘురామ టిడిపి నుంచి మళ్ళీ నరసాపురం పార్లమెంట్ బరిలో దిగే అవకాశాలు ఉన్నాయా? అంటే అవుననే చెప్పొచ్చు. అసలు గత ఎన్నికల్లో రఘురామ టిడిపి తరుపున బరిలో దిగాలి? కానీ చివరి నిమిషంలో వైసీపీలోకి జంప్ చేసి ఎంపీగా గెలిచేశారు.కానీ ఈ సారి ఖచ్చితంగా టిడిపి తరుపున బరిలో దిగే అవకాశాలు ఉన్నాయి. అయితే గత ఎన్నికల్లో ఇక్కడ టిడిపి తరుపున పోటీ చేసి రఘురామపై ఓడిపోయిన వేటూకూరి శివరామరాజు?. ఈసారి ఉండి అసెంబ్లీలో పోటీ చేయనున్నారని తెలుస్తోంది. దీంతో రఘురామకు నరసాపురంలో పోటీ చేసేందుకు లైన్ క్లియర్ అవుతుంది. కాకపోతే ఇక్కడే ఒక ట్విస్ట్ ఉంది..టిడిపి–జనసేనలు పొత్తు ఉంటే మాత్రం?నరసాపురం ఎంపీ సీటు జనసేనకు దక్కుతుంది. ఎందుకంటే 2014 ఎన్నికల్లో టిడిపి పొత్తులో భాగంగా నరసాపురం సీటు బిజేపికి దక్కింది.ఇప్పుడు జనసేనతో పొత్తు ఉంటే టిడిపి?నరసాపురం సీటుని ఆ పార్టీకే ఇచ్చే ఛాన్స్ ఉంది. అప్పుడు రఘురామ?జనసేన బీఫామ్ తీసుకుని పోటీ చేసే అవకాశం ఉంది. పైగా గత ఎన్నికల్లో ఇక్కడ జనసేనకు ఓట్లు బాగానే పడ్డాయి. ఇక టిడిపి–జనసేనలు గెలిస్తే?.మళ్ళీ తన విజయానికి ఎలాంటి ఢోకా లేదని రఘురామ భావిస్తున్నారు. చూడాలి మరి ఈ సారి రఘురామ రాజకీయం ఎలా ఉంటుందో?

# యనమలకు దారేదీ

కాకినాడ, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)గురివింద గింజ తన కింద నలుపుని మరిచిపోయినట్లు?.. టిడిపి నేతలు తాము చేసిన తప్పులని మరిచిపోయి నిత్యం జగన్‌ని టార్గెట్ చేసి విమర్శించే పనిలో పడ్డారు. పోనీ నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు?కానీ గుడ్డిగా విమర్శలు చేసేస్తున్నారు. తాజాగా టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అదే పని చేశారు. జగన్..జనాలని మోసం చేశారని, హద్దులు దాటి అప్పులు చేస్తూ, ప్రజల నెత్తిపై భారం మోపుతున్నారని మాట్లాడారు. టిడిపి చేసిన అభివృద్ధి తప్ప రాష్ట్రంలో వైసీపీ చేసిన



అభివృద్ధి ఏమి లేదని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలొచ్చిన టిడిపిదే గెలుపు అని అన్నారు.అయితే గతంలో టిడిపి ఏ రకంగా అభివృద్ధి చేసిందో ప్రజలు చూశారు?అలాగే యనమల ఆర్థిక మంత్రిగా అప్పులు ఎలా తెచ్చారు?.మంత్రులు, ఎమ్మెల్యేల చిరుతిండికి ఎంత బిల్లులు రాశారో కూడా తెలిసిందే. పైగా ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిడిపిదే గెలుపు అంటున్నారు?అసలు రాష్ట్రం సంగతి వదిలేస్తే?యనమల సొంత నియోజకవర్గం తునిలో టిడిపి గెలిచే పరిస్తితి లేదు. ముందు అక్కడ టిడిపిని గెలిపించుకుంటే బెటర్.అసలు తుని అంటే యనమల కంచుకోట. అక్కడ యనమల వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక 2009 ఎన్నికల్లో ఓడిపోయాక, ఎన్నికల్లో పోటీకి దూరమయ్యారు. 2014 ఎన్నికల్లో యనమల సోదరుడు కృష్ణుడుని తుని బరిలో నిలబెట్టారు. కానీ కృష్ణుడు ఘోరంగా ఓడిపోయారు. కాకపోతే రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం, యనమల ఆర్థిక మంత్రి అవ్వడంతో?కృష్ణుడు తునిలో చేసిన రచ్చ అంతా ఇంతా కాదు.అందుకే 2019 ఎన్నికల్లో మరొకసారి కృష్ణుడుని ప్రజలు ఒడగొట్టారు. రెండోసారి వైసీపీ నుంచి దాడిశెట్టి రాజా గెలిచేశారు. ఇప్పటికీ రాజా తునిలో బలంగా ఉన్నారు. ఆయన్ని ఢీకొట్టడం యనమల ఫ్యామిలీ వల్ల అయ్యేలా లేదు. నెక్స్ట్ ఎన్నికల్లో కూడా తునిలో టిడిపికి పరాభవం తప్పేలా లేదు. ఇలాంటి పరిస్తితుల్లో యనమల?సొంత నియోజకవర్గంలో పార్టీని గెలిపించుకునే శక్తి లేకపోయినా?రాష్ట్రంలో గెలిచేస్తామని హడావిడి చేస్తున్నారు.

# కొడాలి, వంశీలు అడ్డగోలు

హైదరాబాద్, అక్టోబరు 19,(న్యూస్ పల్స్)రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ జీవితాలని మొదలుపెట్టి?రాజకీయంగా ఎదిగిన నాయకులు చాలామంది ఉన్నారు. కానీ టిడిపిలో ఎదిగిన కొందరు నాయకులు ఆ టిడిపికే చుక్కలు చూపిస్తున్నారు. అలా టిడిపికి చుక్కలు చూపిస్తున్న వారిలో మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యే వల్లభనేని వంశీలు ఉంటారని చెప్పొచ్చు. అసలు కొడాలి రాజకీయ జీవితం టిడిపి మొదలైన విషయం తెలిసిందే.2004 ఎన్నికల్లో టిడిపి తరుపున గుడివాడలో పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పుడు వైఎస్సార్ హవాలో కూడా నాని గెలిచారు. ఇక ఇదే సీన్ 2009లో రిపీట్ అయింది. నాని మళ్ళీ గెలిచేశారు. కానీ ఆ తర్వాత కృష్ణా జిల్లాలో దేవినేని ఉమా పెత్తనం ఎక్కువ అవ్వడంతో నాని సైడ్ అయిపోయారు. టిడిపిని వీడి వైసీపీలోకి వచ్చేశారు. వైసీపీలోకి వచ్చాక నాని?.అదే టిడిపికి గుడివాడలో ఓటమి రుచి చూపించారు. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించేశారు. ఇప్పుడు మంత్రిగా సత్తా చాటుతున్నారు. ఇక నాని మీడియా సమావేశం పెడితే చాలు?.చంద్రబాబుకు చుక్కలే. ఆ రేంజ్‌లో బాబుపై ఫైర్ అవుతారు.అలా ఫైర్ అయ్యే నానికి చంద్రబాబు ఏ మాత్రం చెక్ పెట్టలేకపోతున్నారు. గుడివాడలో టిడిపి పూర్తిగా వీక్ గా ఉంది. నెక్స్ట్ ఎన్నికల్లో కూడా ఇక్కడ నాని టిడిపికి చుక్కలు చూపించడం ఖాయమని చెప్పొచ్చు. నాని బాటలోనే వల్లభనేని వంశీ వెళుతున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా వంశీ?గన్నవరం నుంచి గెలిచారు. ఆ తర్వాత వైసీపీలోకి జంప్ చేశారు. వంశీ జంప్ అవ్వడానికి కారణం కూడా దేవినేని ఉమానే.ఇలా వైసీపీలో వంశీ రావడంతో గన్నవరంలో టిడిపికి దిక్కు లేకుండా పోయింది. బచ్చుల అర్జునుడుని ఇంచార్జ్‌గా పెట్టిన ఫలితం లేదు. వంశీ ఫాలోయింగ్ ముందు అర్జునుడు ఏ మాత్రం సరిపోరు. కాబట్టి నెక్స్ట్ ఎన్నికల్లో గన్నవరంలో వంశీ వైసీపీ వైపు బరిలో దిగి టిడిపికి చుక్కలు చూపించడం ఖాయం.



# నంద్యాల లో తెలుగుదేశం పార్టీ నాయకులను అందరినీ ఏకం చేస్తా



నంద్యాల అక్టోబర్ 19, నంద్యాల పట్టణంలో మంగళవారం నాడు ఓ ప్రకటనలో ఏవి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల యందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నాకు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు గారు రాష్ట్ర కార్యదర్శి గా నియమించడం జరిగిందని ఆయన అన్నారు . నన్ను పార్టీ గుర్తించి రాష్ట్ర స్థాయికి రావడానికి కారణం అయిన

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవి ఆర్ ప్రసాద్

జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు గారికి . మరియు నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమ బ్రహ్మానందరెడ్డి కి. యమ్ యల్ సీ. యన్ యమ్ డి పరూక్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏవి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల యందు తెలుగుదేశం పార్టీ లో ఒకొరికి ఒకొరికి అవగాహన లేక చెప్పుడు మాటలు విని చాలా మంది తెలుగుదేశం పార్టీకి నాయకులు మరియు కార్యకర్తలు దూరమైయారని ఆయన అన్నారు. కొంతమంది కోవర్టుల వలన కూడా తెలుగుదేశం పార్టీ నంద్యాల లో దెబ్బ తిన్నదని అన్నారు. ఇక నంద్యాల యందు తెలుగుదేశం పార్టీ లో విబేధాలు రాకుండా అందరినీ కలుపుకుని 2024 సంవత్సరంలో నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల గణన చేయండి

విజయవాడ, అక్టోబరు 19, (న్యూస్ పల్స్)ప్రధాని నరేంద్రమోదీకి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇవాళ ఒక లేఖ రాశారు. బీసీ జనగణన చేపట్టాలని లేఖలో ప్రధానికి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సరైన సమాచారం లేక బీసీలకు అన్యాయం జరుగుతోందని తన లేఖలో సవివరంగా ప్రధానికి వివరించే ప్రయత్నం చేశారు చంద్రబాబు. ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా బీసీలు అన్ని రకాలుగా వెనకబడే ఉంటున్నారని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. బీసీ జన గణన పక్కాగా జరిగి తేనే బీసీలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన లేఖలో వివరించే ప్రయత్నం చేశారు.కాగా, తమ ప్రభుత్వ హయాంలోనే బీసీ జన గణన చేపట్టాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని గుర్తు చేశారు చంద్రబాబు నాయుడు. కులాల వారీగా అందు బాటు లో ఉన్న జనగణన వివరాలు 90 ఏళ్ల క్రితానివి.. అది ఇప్పుడు పనికి రాదని పేర్కొన్నారు. తమ విజ్ఞప్తి పై ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని చంద్రబాబు కోరారు. తమ విజ్ఞప్తి పై ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని కోరారు చంద్రబాబు.ఇదిలాఉండగా, మాజీ మంత్రి ఆనందబాబుకి పోలీసులు నోటీసులు ఇవ్వడంపై టీడీపీ మండిపడింది. ఏపీలో గంజాయి సాగుపై అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి ఆనంద్ బాబు.. చెబితే నోటీసులిస్తారా అంటూ.. తెలుగుదేశం పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో గంజాయి స్మగ్లర్లపై దాడులు నిర్వహిస్తున్న ఇతర రాష్ట్రాల పోలీసులకు నోటీసులు ఇచ్చే దమ్ము ప్రభుత్వానికి, పోలీసులకు ఉందా అని ఆపార్టీ అధికార ప్రతినిధి పట్టాభిరాం ప్రశ్నించారు.

# పెట్రో ధరలు...



న్యూఢిల్లీ, అక్టోబరు 19 ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రం చుక్కలనంటుతోన్న పెట్రోల్ ధరలను కంట్రోల్ చేసే పనిలో పడిందా? ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో దిద్దుబాటు చర్యలు చేపట్టిందా? అంటే అవుననే అంటున్నాయి ఢిల్లీ వర్గాలు. అసలు పెట్రోల్ ధరలు తగ్గేనా? అనే ఆలోచనల్లోకి వెళితే, పెరగడమే కాని తగ్గడం లేదు అన్నట్లుగా ఉంది పెట్రోల్, డీజిల్ ధరల రేట్లు చూస్తే. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటుతున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్రం చమురు ధరల సవాల్ను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్టు తెలుస్తున్నది.పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు కేంద్రప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. పెట్రోల్ ధరలు తగ్గించడానికి ఆర్థిక శాఖతో కేంద్ర ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. చమురు ధరలు తగ్గించాలని భావిస్తున్న పెట్రోలియం

## దిద్దుబాటు చర్యల్లో కేంద్రం..

శాఖ ఇందుకోసం ఆర్థిక శాఖతో చర్చించినట్లు సమాచారం. చమురు ధరలపై విధిస్తున్న అధిక పన్నులపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ట్యాక్స్ విషయంలో ప్రజలపై భారం తగ్గించేలా నిర్ణయం ఉండాలని భావిస్తోందట. ఎల్పీజీ సబ్సిడీనీ కేంద్ర ప్రభుత్వం సమీక్షించాలని యోచిస్తున్నట్టు తెలిస్తోంది. అవసరమైన వారికి మాత్రమే ఎల్పీజీ సబ్సిడీ అందించాలని భావిస్తున్నట్టు సమాచారం.చమురు ధరలు తగ్గించాలంటే కేవలం కేంద్ర ప్రభుత్వమే నిర్ణయాలు తీసుకుంటే సరిపోదు. ఇందుకోసం కంపెనీలతోనూ చర్చిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. సౌదీ అరేబియా మొదలు రష్యా వరకు కేంద్రం చమురు కంపెనీలతో చర్చించి ధరలు తగ్గించే అవకాశాలను పరిశీలిస్తుందట. వచ్చే మూడు నెలల వరకు బ్యారెల్ చమురు ధర 70 అమెరికన్ డాలర్లు ఉండాలని, అందుకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవాలని సూత్రప్రాయ అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవానికి దేశంలో చమురు ధరలు ఆకాశాన్నంటాయిదేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. సామన్యుడికి భారంగా మారిన ఇంధన ధరలను తగ్గించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది.దేశంలో పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనపై ఏకాభిప్రాయం కుదరని నేపథ్యంలో ఇతర మార్గాలను అన్వేషిస్తోంది కేంద్రం. ఈ మేరకు ఆర్థిక శాఖతో కేంద్రం సంప్రదింపులు జరుపుతోంది.ఇక, సౌదీ అరేబియా నుంచి రష్యా వరకు చమురు ఉత్పత్తి చేస్తున్న పలు దేశాలతోనూ పెట్రోలియం శాఖ ఈ విషయమై చర్చలు జరుపుతోంది. అంతర్జాతీయ మార్కెట్ లో బ్యారెల్ ముడి చమురు ధర 70 డాలర్లకు మించకుండా రానున్న 3 నెలల పాటు చర్యలు చేపట్టేలా ప్రతిపాదనలు చేసింది.

# గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కారాలు

కాకినాడ సిటీ అక్టోబర్ 19 మురుగప్ప గ్రూప్ వారి కోరమాండల్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కార కార్యక్రమం మంగళవారం ఉదయం స్థానిక సూర్యకళామందిరంలో ఆంధ్ర రిజనల్ బిజినెస్ హెడ్ కే యస్ ఆర్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కాకినాడ నగర శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ బాలికల ప్రతిభ గుర్తించి, ఇటువంటి పురస్కారాలు అందించడం ఆనంద దాయకమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడ స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాలు వల్ల పిల్లలు మరింత విద్యకు ఆకర్షితులు అవుతారని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మరోక అతిధి కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ, ఎక్కడ విద్య అభివృద్ధి చెందుతుందో, అక్కడ మెరుగైన సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో స్త్రీ తన కాళ్ళపై తాను నిలబడాలి అంటే విద్య చాలా అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇస్తున్న అనేక పొత్సాహకాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని పిలుపు నిచ్చారు .కోరమాండల్ వంటి సంస్థలు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం పెరిగి, విద్యలో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని గీత అన్నారు. ఈ సంధర్భంగా రీజియన్ బిజినెస్ హెడ్ చక్రవర్తి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో

ఆరు జిల్లాల ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు వందల మంది బాలికలను ప్రతిభ ద్వారా గుర్తించి, వారికి రూ3500,రూ5000 చొప్పున ప్రతిభా పురస్కారాలు కోరమాండల్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. 2016–17 నుండి ఊ ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నామని, గత ఏడాది కరోనా కారణంగా నిలిచిపోయిన ఈ పురస్కారాలు, ఈ సంవత్సరం పురస్కారాలతో కలిపి జిల్లా వ్యాప్తంగా 200 మంది బాలికలకు ప్రతిభ పురస్కారాలు అందించినట్లు చక్రవర్తి తెలిపారు. తొమ్మిదో తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా ఈ ప్రతిభ పురస్కారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ యస్. విజయకుమార్, కోరమాండల్ మేనేజర్లు కే.సుధాకర్, కీర్తి కృష్ణ,జి.రామోజీ తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి క్యాష్ డిపాజిట్ స్కీమా, లేక స్కామా..!

తిరుపతి అక్టోబర్ 19 ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తులకు ఇచ్చే రూములకు కట్టించుకునే క్యాష్ డిపాజిట్ ను తిరిగి చెల్లించే ప్రక్రియ లో పూర్తి దోపిడి కొనసాగుతున్నదని, ఇది వెంకన్న హుండీకా లేక జగన్ ఖజానాకు పంపుతున్నారా, దీనిని ప్రోత్సహిస్తున్న టీటీడీ పాలక మండలి ఈ పద్ధతిని వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో అలిపిరి గరుడ సర్కిల్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని "జనసేన పార్టీ తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్ ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ హెచ్చరిస్తూ ఈ స్పీడ్ యుగంలో ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా చెల్లించిన డిపాజిట్ను క్షణాలలో శ్రీవారి భక్తుల ఖాతాలలోకి రావాల్సింది పోయి 20 రోజులు గడుస్తున్నా అకౌంట్లో వేయకపోవడం దోపిడీకి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు, సాధారణంగా గోవిందుని పై ఉన్న భక్తితో నిలువు దోపిడీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది కానీ కొండపై అడుగుపెట్టినప్పటి నుంచి తిరిగి వెళ్లే లోపు భక్తుల్ని పూర్తిగా దోచేస్తున్నారని దుయ్యబట్టారు, గతంలో ఈవో సాంబశివరావు గదుల క్యాష్ డిపాజిట్ను రద్దు చేసినట్లు ఇప్పుడు కూడా డిపాజిట్లును రద్దు చేయాలి అని అన్నారు, లేనిపక్షంలో

## భక్తులను నిలువుదోపిడి చేస్తున్నారు.

## జనసేన పార్టీ హెచ్చరిక.

అలిపిరి పాదాల మండపం వద్ద భారీ నిరసన ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, రాజారెడ్డి, పగడాల మురళి, సుమన్, బలరాం కృష్ణ , మనోజ్ ,శేష , చరణ్ , బాల, రమేష్, రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జనసేన

# సిరిమానోత్సవం ఏర్పాట్లు పూర్తి

విజయనగరం అక్టోబరు 19, (న్యూస్ పల్స్)పైడితల్లి అమ్మవారి ఉత్సవాల్లో కీలక ఘట్టం సిరిమానోత్సవం జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కొవిడ్ ఆంక్షల నేపథ్యంలో పరిమిత సంఖ్యలో భక్తుల నడుమ సిరిమానోత్సవం జరగనుంది. పోలీసులు మూడంచెల భద్రతను అమలు చేస్తున్నారు. ఎక్కడికక్కడే బారికేడ్లు ఏర్పాటు చేశారు. సిరిమాను వీక్షణకు ఎత్తుబ్రిడ్జి, కోట, మూడులాంతర్లు, కొత్తపేట జంక్షన్‌తో పాటు నగరంలోని పలు కూడళ్లలో స్క్రీన్లను ఏర్పాటు చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సిరిమాను తిరిగేందుకు వీలుగా ముహూర్తాన్ని నిర్ణయించారు. సాయంత్రం 5 గంటలకు ఉత్సవం ముగిసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. కరోనా నిబంధనల వలన రథోత్సవంలో భక్తులకు అనుమతి నిరాకరించారు. రథాలు ఊరేగింపుకు అధికారుల సన్నాహాలు చేస్తున్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకు అమ్మవారి దర్శనాలకు అనుమతించారు. మంత్రి బొత్స సత్యన్నారాయణ, ఎమ్మెల్యే వీరభద్రస్వామి ఉత్సవ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కరోనా నిబంధనలు ఎవరైనా పాటించాల్సిందేనని దేవస్థాన అనువంశక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.

# అక్టోబరు 20న పౌర్ణమి గరుడసేవ

తిరుమలఅక్టోబర్ 19, తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 20న బుధవారం రాత్రి పౌర్ణమి గరుడసేవ జరగనుంది. రాత్రి 7 నుండి రాత్రి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తార

# శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలోఅష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభం

తిరుపతి,అక్టోబర్ 19, శ్రీనివాసమంగాపురం సమీపంలోని శ్రీవారి మెట్టు వద్ద గల శ్రీ వేంటేశ్వర స్వామివారి ఆలయంలో అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బుధవారం శ్రీ భోగశ్రీనివాసమూర్తిని ప్రతిష్టించనున్న నేపథ్యంలో ఉదయం అభిషేకం, స్నపనతిరుమంజనం చేపట్టారు. అదేవిధంగా క్షీరాధివాసం నిర్వహించారు. సాయంత్రం విశేష హోమాలు, అష్టబంధనం నిర్వహిస్తారు. అక్టోబరు 20న ఉదయం 6 నుండి 7 గంటల వరకు మహాశాంతి అభిషేకం, హోమాలు, పూర్ణాహుతి, ఆవాహన అర్చన నిర్వహిస్తారు. ఉదయం 11 గంటలకు మహాసంప్రోక్షణ జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రీ ధనంజయుడు, సూపరింటెండెంట్ శ్రీ రమణయ్య, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం

## - ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాల తోనే శాంతి
## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి



పెద్దపల్లి అక్టోబర్ 19 రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో అక్టోబర్ 21 ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభి రక్తదానం చేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపద సమయంలో మరొకరి ప్రాణం కాపాడుతుందన్నారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎందరో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల వల్ల ప్రస్తుతం సమాజంలో శాంతి నెలకొందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినట్లు అయితే అట్టి ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసరంగా రక్తం కావాల్సి వస్తుంది, వారికి సరైన సమయంలో రక్తం అందుబాటులో ఉంటే చికిత్స అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ రక్తదానం చేయడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, రక్తదానం చేయడం వలన ప్రజల ప్రాణాలను కాపాడిన వారు అవుతారని, మనతో పాటు మన చుట్టుపక్కల వారి గురించి ఆలోచించడం ద్వారా సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ పరోపకారం చేయాలని సూచించారు. అమరుల త్యాగాలను స్మరిస్తూ రామగుండం కమిషనరేట్ పరిధిలోని రెండు జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పెద్దపల్లి పోలీస్ శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి రవీందర్, ఏసీపీ సారంగపాణి, సీఐలు ప్రదీప్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, అనిల్, ఎస్ఐ లు రాజేష్, ఉపేందర్, వెంకటేష్, లక్ష్మణ్, శ్రీనివాస్, జానీ పాషా, రాజ వర్ధన్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కీచక టీచర్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు - అరెస్ట్

గుంటూరు అక్టోబర్ 19గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక దాడికి యత్నించిన ప్రైవేట్ స్కూల్ నడుపుతున్న టీచర్ శివారెడ్డి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే పట్టణంలోని ప్రైవేట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న బాలికపై ఆ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తించి, ఇబ్బందికి గురి చేయటంతో విషయాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది.ఇదంతా దసరా సెలవులకు ముందుగానే జరిగినట్లు తరువాత పాపను స్కూల్ కి వెళ్ళమని తల్లిదండ్రులు అనడంతో, నేను వెళ్ళనని కన్నీటి పర్యంతమై ఉపాధ్యాయుడి వికృత క్రీడ చెప్పి బోరున విలపించింది. దీంతో తల్లిదండ్రులు టీచర్ ను ప్రశ్నించగా సరైన సమాధానం రాక పోవటంతో ఆగ్రహం చెందిన కుటుంబ సభ్యులు టీచర్ ను లాక్కొని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వెళ్ళారు.విచారణ చేసిన పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పంచాయతీ వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలి..

## ఎమ్మెల్యే ఆర్ధర్

నందికొట్కూరు. అక్టోబర్ 19( విభారె) గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామాభి?ద్ధికి కృషి చేయాలని నందికొట్కూరు శాసనసభ్యులు తోగుర్ ఆర్థర్ అన్నారు. గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు మరియు ఉప సర్పంచుల శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూర్ ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ హాజరైయ్యారు. మంగళవారం నందికొట్కూరు ఎంపీడీవో కార్యాలయం నందు నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు రెండు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులు మరియు ఉప సర్పంచులకు నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తమ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని తమ వంతు బాధ్యతలను విధులను గుర్తు చేస్తూ ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పంచాయతీ పరిపాలనను పటిష్టంగా అమలు చేయటానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు నేరుగా సేవలను అందించటానికి సర్పంచులకు అధికారులు ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధిగా గ్రామస్తుల సహకారంతో పారదర్శకంగా పాలన అందించాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తే జీవితాంతం ప్రజా ప్రతినిధిగా అవకాశాలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూర్ మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మ , మున్సిపల్ కౌన్సిలర్ ధర్మా రెడ్డి, వైసీపీ నాయకులు జగన్ రఫీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగుల పై దాడి చేసే వారిని కఠినంగా శిక్షించాలి

పాములపాడు అక్టోబర్ 19( విభారె)2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలి అని అన్నారు ఏపీ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శీలం శ్రీనివాస్ దివ్యాంగుల ను ఎవరైనా వైకల్యం పేరుతో సంబోధిస్తే వారిని కఠినంగా శిక్షించాలని, దివ్యాంగుల హక్కుల చట్టం లోని సెక్షన్ ల ప్రకారం వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు పరిచి ఇటీవల కాలంలో రాష్ట్రంలో దివ్యాంగుల మహిళ పైన మానసిక దివ్యాంగురాలు పైన అనేక చోట్ల అత్యాచారం చేసిన కూడా వారిని అరెస్టు చేయకుండా వదిలి పెడుతున్నానని, అభం శుభం తెలియని మానసిక దివ్యాంగ మహిళలపై అత్యాచారం చేసిన వారిని వెంటనే తగిన శిక్ష పడే విధంగా పోలీసులుచర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు,

# భక్తితో అల్లాను ఆరాధించాలి

### ముస్లిం సోదరులు భక్తి మార్గంలో నడవాలి
### భక్తి శ్రద్ధలతో భగవంతుడిని పూజించాలి
### మౌలి సాహెబ్,ఉషేన్ వలి మొహమ్మద్ ముత్తాలి

కౌతాళం అక్టోబర్ 19( విభారె)భక్తితో భావనతో భక్తిశ్రద్ధలతో అల్లాను ఆరాధించి పూజించాలనిముస్లిం సోదరులు అల్లహ్ మార్గం లో నడవాలని మౌలి సాహెబ్,మొహమ్మద్ ముత్తాలి హుస్సేన్ వలి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు మహమ్మద్ ప్రవక్త సోల్లెల్లాహు అలైహి వ సొల్లెం మొహమ్మద్ రసూలుల్లాహ్ జన్మదిన సందర్భంగా మసీదు ల్లో బయన్, ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. బయన్ లో మొహమ్మద్ ప్రవక్త గురించి ముస్లిం సోదరులు 5 పుటల నమాజ్ గురించి ప్రత్యేకంగా వివరణ ఇచ్చారు. ప్రతి ముస్లిం సోదరులు 5 పుటల నమాజ్ చేస్తూ భక్తి మార్గం లో నడవాలని కోరారు. మసీదులో జెండా తోరణాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అసర్ నమాజ్ అనంతరం మొహమ్మద్ ప్రవక్త జ్ఞాపకాలను ట్రాక్టర్ లో మరియు జెండా జూలూస్ ను విడివిదుల్లో భారీగా ఊరేగింపుగా ఊరేగించారు. ఈ ఊరేగింపు లో ముస్లిం సోదరులు నారే తక్బీర్, అల్లాహు అక్బర్ ,హమ్ ఏక్ హై, అంటూ నినాదాలు చేశారు. ఊరేగింపు అనంతరం మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. అనంతరం మసీదుల్లో ముస్లిం సోదరులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మసీదు మొహమ్మద్ ముతల్లి మరియు మౌళిసాహెబ్ లు సభ్యులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి సంధర్బంగా నేడు రాష్ట్ర స్థాయి దేశవు ఎద్దుల బండ లాగుడు పోటీలు

తుగ్గలి అక్టోబర్ 19( విభారె)తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం నందు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి మరియు మందిర నిర్మాణపంచమ వార్షికోత్సవ సందర్భముగా నేడు జోన్నగిరి గ్రామము నందు రాష్ట్ర స్థాయి దేశవు ఎద్దుల బండ లాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు జొన్నగిరి వాల్మీకి సేవ సమితి సభ్యులు తెలియజేసారు. బుధవారం రోజున ఉదయం 8.00 గం.లకు శ్రీ వాల్మీకి మహర్షి అభిషేకములు,మధ్యాహ్నం 1.00 గంటలకు అన్నప్రసాద సమర్పణ,అనంతరం 4.00 గం. లకు శ్రీవాల్మీకి మహర్షి విగ్రహము ఊరేగింపు కార్యక్రమము నిర్వహిస్తునట్లు వారు తెలియజేసారు. రాష్ట్ర స్థాయి దేశవు ఎద్దుల బండ లాగుడు పోటీలు ఉదయం 8.30ని.లకు బండలాగు పోటీలు ప్రారంభమవుతుందనిమొదటి బహుమతి 20,000 రూ,రెండవ బహుమతి 15,000,మూడవ బహుమతి 10,000,నాల్గవ బహుమతి దాత 8,000,ఐదవ బహుమతి దాత 5.000,ఆరవ బహుమతి దాత 3,000,ఏడవ బహుమతి దాత 2,000 రు అందజేయునట్లు వారు తెలియజేసారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వాల్మీకి జయంతిని విజయవంతం చేయాలని జొన్నగిరి వాల్మీకి సేవా సమితి సభ్యులు తెలియజేశారు.

# తండ్రిని హతమార్చిన తనయుడు

గుంటూరుఅక్టోబర్ 19( విభారె)ఆస్తి కోసం కన్న తండ్రినే హతమార్చిన ఘటన గుంటూరు జిల్లా తాడికొండ మండలంలోని బండారుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం బండారుపల్లి గ్రామానికి చెందిన కళ్ళే పాపయ్య (80) కు ఐదుగురు ఆడపిల్లలు ఇద్దరు మగపిల్లలు సంతానం. పాపయ్య పిల్లలందరికీ వివాహాలు అవడంతో ఇతర ప్రాంతాలలో నివాసం ఉంటున్నారు. పాపయ్య కు సొంత ఇల్లు ఉండటంతో పాపయ్య భార్యతో ఓ గదిలో,పెద్ద కుమారుడు ఓ గదిలో చిన్న కుమారుడు మరో గదిలో నివాసముంటున్నారు. చిన్న కుమారుడైన నారాయణ మద్యానికి బానిసై తరచూ ఆస్తిని తన పేర వ్రాయాలని తల్లిదండ్రులతో గొడవ పడ సాగాడు మద్యం తాగిన ప్రతిసారి ఇంటిని తన పేర రాయాలని తల్లిదండ్రులతో గొడవ పడుతూ ఉన్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం మద్యం సేవించిన నారాయణ తండ్రి తో గొడవపడి పాపయ్యను పైకిఎత్తి కింద పడవేయడంతో పాపయ్య తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న తాడికొండ ఎస్ఐ వెంకటాద్రి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి నిందితుడైన నారాయణ స్టేషన్ కు తరలించారు.

# నెల్లూరు పార్లమెంటరీ సమస్యలపై కలెక్టర్ తో చర్చించిన ఎంపీ ఆదాల

నెల్లూరు అక్టోబర్ 19( విభారె) నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ కె .వి. ఎన్. చక్రధర్ బాబును క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ సమస్యలపై ఆయనతో మాట్లాడారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు మరియు పనులు నిర్వహణ గురించి కలెక్టర్ తో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చర్చించినట్లు సమాచారం. ఆయనతోపాటు విజయ డైరీ ఛైర్మన్ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, పాముల హరి, నరసింహారావు, మధు తదితరులు ఆయనతోపాటు ఉన్నారు.

# రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ

తుగ్గలి అక్టోబర్ 19( విభారె) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు సొమ్మును తీసుకొని గృహాలు నిర్మాణం చేయలేని లబ్ధిదారులకు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల రాంపల్లి,బొందిమడుగుల మరియు లింగనేనిదొడ్డి గ్రామాలలోని లబ్ధిదారులకు రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. మూడు గ్రామాల పరిధిలో 724 లబ్ధిదారుల గాను 1,97,70,592 రూపాయలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని, మొత్తం సొమ్మును రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంలో తుగ్గలి మండల రెవెన్యూ శాఖ అధికారులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి రెవెన్యూ రికవరీ నోటీసులను అందజేస్తున్నారు. అందుబాటులో లేని వారికి మరియు నోటీసులు తిరస్కరించిన వారికి ఇంటి వద్ద ఆర్.ఆర్ నోటీసులను అతికిస్తున్నారు. జిల్లా అధికారులు ఇచ్చిన గడువు లోపల తీసుకున్న సొమ్ము మొత్తం కట్టాలని,లేనిపక్షంలో లబ్ధిదారుల ఆస్తులను జప్తు చేస్తామని అధికారులు లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, వీఆర్వోలు వెంకట్రాముడు,బాలవర్ధి నాయుడు, రేష్మ,రాజ్ కుమార్ నాయక్,నాగలక్ష్మి తదితర విఆర్వోలు,వీఆర్ఏలు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవసేవ

బేతంచర్ల అక్టోబర్ 19( విభారె)మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ పండగని పురస్కరించుకొని ఈరోజు మహమ్మద్ ప్రవక్త జయంతిని మిలాద్ ఉన్ నబీ పండగగా జరుపుకుంటారని ఈ సందర్భంగా మత సామరస్య చైతన్య వేదిక, హెల్పర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అనాధలకు వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మొదటగా బేతంచెర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బాలింతలకు డాక్టర్ నాగరాణి చేతుల మీదుగా బ్రెడ్లు, పళ్ళను పంపిణీ చేశారు. అనంతరం చిన్నపిల్లల అనాధ ఆశ్రమం, మిస్పా వృద్ధాశ్రమాలలో పండ్లు పంపిణీ చేశారు. సామరస్య చైతన్య వేదిక అధ్యక్షుడు నూర్ అహ్మద్ సభ్యుడు సత్తార్ వృద్ధులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాహ్మద్ ప్రవక్త అడుగుజాడల్లోనే తాము నడుస్తున్నా మని ప్రతి ఒక్కరు సేవాభావం అలవర్చుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ జయంతి గౌడ్, రఫీ, గూటం భగవాన్, జాకీర్, స్వాములు, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

# పూజా హెగ్డే తెలుగు వంటల ముచ్చట్లు



సాదారణంగా హీరోయిన్స్ ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు. ఎంతగా తినాలని మనసులో ఉన్నా కూడా కట్టి పెట్టి మరీ డైట్ ను ఫాలో అవుతారు. తమ ఫిజిక్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం కోసం నోరు కుట్టేసుకుని ఉంటారు అనడంలో సందేహం లేదు. కొందరు మాత్రం తినడం మానేయకుండా తిన్న మేరకు వర్కౌట్లు చేస్తూ ఉంటారు. పూజా హెగ్డే రెండవ కేటగిరిలోకి వస్తుందట. తిండి విషయంలో అస్సలు తగ్గేదేలే అన్నట్లుగా ఉంటుందట. తాజాగా మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ సినిమా ప్రమోషనల్ కార్యక్రమంలో ఒక చిట్ చాట్ లో తన ఫుడ్ హ్యాబిట్స్ గురించి చెప్పుకొచ్చింది. మా కుక్ ఒక తెలుగు వ్యక్తి. కనుక వారు చేసే వంటల్లో ఎక్కువగా తెలుగు వంటలు ఉంటాయి. వారు అన్ని తెలుగు వంటలు చక్కగా చేస్తారని పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. ఇక తాను ముకుంద సినిమా షూటింగ్ లో పాల్గొనే సమయంలో నాకు ఆంధ్రా ఫుడ్ అంటే ఇష్టం ఏర్పడింది. తెలుగు ఫుడ్ నాకు చాలా స్పెషల్ అంటూ పూజా చెప్పుకొచ్చింది. పూత రేకులు.. హైదరాబాదీ బిర్యానీ.. గోంగూర.. రొయ్యల కూర నాకు చాలా ఇష్టం. వీటిని రెగ్యులర్ గా తింటూ ఉంటాను అంటూ చెప్పుకొచ్చింది. డైటింగ్ పేరుతో నేను ఎక్కువగా కడుపు మాడ్చుకోను అని.. ఒక ప్రత్యేకమైన పద్దతిలో నేను కావాల్సినంత తినడంతో పాటు అందుకు తగ్గట్లుగా వర్కౌట్లు చేయడం వల్ల నేను ఎప్పుడు ఒకే విధంగా ఉంటున్నాను అంటూ చెప్పుకొచ్చింది. ఇక పూజా హెగ్డే సినిమాల విషయానికి వస్తే ఈ అమ్మడు తెలుగు లో నటించిన మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ సినిమా ఇటీవలే విడుదల అవ్వగా ఈమె నటించి విడుదలకు సిద్దం ఉన్న రాధే శ్యామ్ మరియు ఆచార్య సినిమాల కోసం అభిమానులు వెయిట్ చేస్తున్నారు. మరో వైపు తమిళంలో మరియు హిందీలో కూడా ఈమె సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ లో వరుస ఆఫర్ల కోసం ఈ అమ్మడు సుదీర్ఘ కాలంగా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. కాని ఈ అమ్మడికి వస్తున్నా ఆఫర్లు మాత్రం అంతంత మాత్రమే. కాని టాలీవుడ్ లో మాత్రం ఈమె కు పోటీ లేదు అన్నట్లుగా స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

# ఆర్య3 .. సుకుమార్ అలాంటి తప్పు చేస్తాడా?



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ తెరకెక్కించిన ఆర్య ఎంత పెద్ద హిట్టయ్యిందో తెలిసిందే. బన్నీని హీరోగా నిలబెట్టిన చిత్రమిది. ఈ ఫ్రాంఛైజీలో రెండు సినిమాలు వచ్చాయి. ఆ రెండిటిలో అల్లు అర్జున్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. బన్ని తనకంటూ ఓ యూనిక్ స్టైల్ ఉందని నిరూపించింది ఈ సినిమాలతోనే. ఆ తర్వాత ఈ ఫ్రాంఛైజీని సుకుమార్ కొనసాగించకపోవడంపై అభిమానులు సందిగ్ధంలోనే ఉన్నారు. కానీ ఎట్టకేలకు ఆర్య 3 ని తెరకెక్కించే పనిని వేగవంతం చేస్తున్నారని కథనాలొస్తున్నాయి. అయితే పార్ట్ 3లో బన్ని కాకుండా విజయ్ దేవరకొండ నటిస్తే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన తెరపైకొచ్చిందట. దేవరకొండకు యువతరంలో గొప్ప ఫాలోయింగ్ ఉంది. అందువల్ల ఆర్య-3 కి అతడు న్యాయం చేస్తాడనే సుకుమార్ భావిస్తున్నారట. చాలా కాలానికి నిశ్శబ్దాన్ని విరమించుకున్న సుకుమార్ ఆర్య 3 ని దేవరకొండతో చేయడం ద్వారా తాను హిట్ ఫ్రాంఛైజీని కొనసాగిస్తానని వెల్లడించడంతో ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమాని ఫాల్కన్ క్రియేషన్స్ సహకారంతో చాలా కాలం క్రితం సుకుమార్ ప్రకటించాడు. ఇప్పుడు అధికారికంగా అతడు మరోసారి ప్రకటన చేయాల్స ఉంటుంది. అయితే ఆర్య ఫ్రాంఛైజీలో బన్నీని విజయ్ తో రీప్లేస్ చేస్తే అతడి అభిమానులు అంగీకరిస్తారా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. విజయ్ యూనిక్ స్టైల్ తో ఆకట్టుకుంటున్నా బన్నీ ఫ్యాన్స్ కి ఇది నిరాశను కలిగించేది అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు అల్లు అర్జున్ ని పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించడమే ధ్యేయంగా సుకుమార్ పుష్ప ఫ్రాంఛైజీని తెరకెక్కిస్తున్నారు. పుష్ప-1 చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతోంది. కేవలం మూడు పాటలు మాత్రమే తెరకెక్కాల్సి ఉందని తెలిసింది. మరొక వైపు దేవరకొండ తన మొదటి పాన్-ఇండియా వెంచర్ 'లైగర్'తో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుత ప్రాజెక్టులు పూర్తయితే సుకుమార్ - దేవరకొండ మూవీపై అధికారిక ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు.

ఆర్య2 విడుదలైన పదేళ్లకు పార్ట్ 3 ప్లానింగ్అల్లు అర్జున్ కి స్టైలిష్ స్టార్ అన్న పేరు ఎలా వచ్చింది? అంటే అందుకు కారణం 'ఆర్య' సిరీస్ అనడంలో సందేహం లేదు. బన్నీని అత్యంత స్టైలిష్ గా ఎలివేట్ చేసిన డైరెక్టర్ గా సుకుమార్ కి పేరొచ్చింది. నేడు ప్రపంచవ్యాప్తంగా అల్లు అర్జున్ స్టైల్ గురించి మాట్లాడుకుంటున్నారంటే సుక్కూ క్రియేట్ చేసిన ఆర్య పాత్ర వల్లనే. పూరి- దేశముదురు పక్కా మాస్ అండ్ స్టైలిష్ హీరోగా ఎలివేట్ చేస్తే ఆ స్థాయిని ఆర్య 2 మరో లెవల్ కి తీసుకెళ్లింది. అందుకే ఆర్య - ఆర్య 2 చిత్రాల్ని బన్ని ఎప్పటికీ మర్చిపోలేరు. ఆర్య 2 రిలీజై ఇప్పటికే పది సంవత్సరాలైంది. ఇప్పటికీ ఈ మూవీ గురించి అభిమానులు గొప్పగానే చెప్పుకుంటున్నారంటే అది సుక్కూ పనితనం అనే చెప్పాలి. అలాంటి గొప్ప అవకాశం ఇచ్చిన సుకుమార్ కి కృతజ్ఞతలు చెప్పాడు బన్ని. ఆర్య 2 కమర్షియల్ సక్సెస్ అవ్వకపోయినా బన్ని నటించిన స్టైలిష్ సినిమాల్లో ది బెస్ట్ అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి దేవీశ్రీ ఇచ్చిన చార్ట్ బస్టర్ ట్యూన్స్ ఇప్పటికీ మరువలేరు యూత్. ఉప్పెనంత ఈ ప్రేమకి.. గుప్పెడంత గుండె ఏమిటో.. పాట ఓ ట్రెండ్ సెట్టర్ అయ్యింది. ఇన్నేళ్లయినా ఆర్య ఫ్రాంఛైజీ సినిమాలతో బన్ని ఎంతో ఎమోషనల్ గా కనెక్టయ్యి ఉన్నారంటే అర్థం చేసుకోవచ్చు.

# శంకర్-చరణ్ సినిమాపై క్రేజీ అప్డేట్..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - అగ్ర దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో ఓ భారీ ప్రాజెక్ట్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో చెర్రీ సరసన బాలీవుడ్ బ్యూటీ కియరా అద్వానీ హీరోయిన్ గా నటించనుంది. ఇటీవలే ఈ చిత్రాన్ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే చరణ్ కెరీర్ లో వస్తున్న ఈ 15వ సినిమా నేపథ్యానికి సంబంధించిన సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. చఖీఅ15 ఒక పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ అని.. శంకర్ తరహా సందేశాత్మక అంశాలతో కూడిన కమర్షియల్ సినిమా అని మొదటి



నుంచీ వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల హీరోయిన్ కియారా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఇదే క్రమంలో ఈ సినిమా కథాంశం ఇదేనంటూ అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇందులో చరణ్ ఒక ఐఏయస్ ఆఫీసర్ గా కనిపిస్తారని.. అతను రాజకీయాల్లో అడుగుపెట్టి అస్తవ్యస్తమైన పొలిటికల్ సిస్టమ్ ని ఎలా సరిచేస్తాడు అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశమని అంటున్నారు. ఇప్పటికే విడుదలైన ఖీఇ15 అనౌన్స్ మెంట్ పోస్టర్ ని బట్టి ఇందులో రామ్ చరణ్ ప్రభుత్వోద్యోగిగా కనిపిస్తారని హింట్ ఇచ్చారు. అలానే గతంలో శంకర్ తీసిన 'ఒకే ఒక్కడు' సినిమా కూడా అవినీతి మయమైన రాజకీయ వ్యవస్థ మీదే ఉంటుంది. ఇప్పుడు చరణ్ తో చేసే సినిమా కూడా ఇంచుమించు అలాంటిదే అయినా.. ఇందులో దర్శకుడు చెప్పబోయే పాయింట్ ని డిఫరెంట్ గా ప్రెజెంట్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. శంకర్ సినిమా అంటే మంచి మెసేజ్ మాత్రమే కాదు.. విజువల్ వండర్ గానూ ఉండబోతుందని చెప్పవచ్చు. అదులోనూ ఇది శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఫస్ట్ స్ట్రైయిట్ తెలుగు మూవీ. గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోతున్న దర్శకుడు.. రామ్ చరణ్ సినిమాతో బౌన్స్ బ్యాక్ అవుతారని అందరూ ధీమాగా ఉన్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన సెట్ల నిర్మాణం జరిగింది. ఓ సాంగ్ తో షూటింగ్ స్టార్ట్ చేయనున్నారని సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు - శిరీష్ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది దిల్ రాజు బ్యానర్ లో వస్తున్న మైలురాయి 50వ చిత్రం. అందుకే ఈ సినిమాని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. తమ ప్రొడక్షన్ లోనే హయ్యెస్ట్ బడ్జెట్ ప్రాజెక్ట్ గా చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందు కోసం సుమారు 170 కోట్ల వరకు కేటాయించారని ప్రచారం జరుగుతోంది.'శంకర్ - చరణ్' సినిమాలో అంజలి - సునీల్ - శ్రీకాంత్ - జయరామ్ - నవీన్ చంద్ర ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. అలానే తమిళ నటుడు ప్రభు కకూడా ఈ టీమ్ తో జాయిన్ అవుతారని టాక్. ఎస్ ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా.. ప్రముఖ గేయ రచయితలు రామజోగయ్య శాస్త్రి - అనంత శ్రీరామ్ పాటలు రాస్తున్నారు. బుర్రా సాయి మాధవ్ సంభాషణలు అందిస్తున్నారు. తిరు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా.. జానీ మాస్టర్ కొరియోగ్రాఫర్ గా వర్క్ చేయనున్నారు.

# టీమిండియా ఒత్తిడిలో ఉంది.. అందుకే ధోని మెంటార్‌గా



టి20 ప్రపంచకప్ 2021 నేపథ్యంలో టీమిండియా ఒత్తిడి గురవుతోందని.. అందుకే ఎంఎస్ ధోనిని మెంటార్‌గా ఎంపికచేశారంటూ పాకిస్తాన్ మాజీ క్రికెటర్ తన్వీర్ అహ్మద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మరోవైపు ఈసారి ప్రపంచకప్ దుబాయ్‌లో జరుగుతుండడంతో పాకిస్తాన్ జట్టుకు బాగా కలిసివస్తుందని తెలిపాడు. ఏబీపీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన్వీర్ అహ్మద్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇంటర్వ్యూలో కపిల్‌దేవ్, సెహ్వాగ్ కూడా పాల్గొన్నారు."పేపర్‌పై చూస్తే టీమిండియా కచ్చితంగా బలంగా కనిపిస్తుంది. టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఫేవరెట్‌గా కనిపిస్తున్నప్పటికి తాజా ప్రదర్శనను తీసుకుంటే మాత్రం కాస్త ఒత్తిడి ఉన్నట్లు అనిపిస్తుంది. ముఖ్యంగా విరాట్ కోహ్లి విషయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. టి20 ప్రపంచకప్ తర్వాత ఆ ఫార్మాట్‌లో కెప్టెన్సీ పదవికి గుడ్‌బై చెప్పనున్నట్లు కోహ్లి ఇప్పటికే తెలిపాడు. నా ప్రదర్శన బాగాలేకనే టి20 కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు కోహ్లి ప్రకటించాడని.. గిఫ్ట్‌గా టి20 ప్రపంచకప్‌ను అందించాలని టీమిండియా భావిస్తోంది. దీనివల్ల ఒత్తిడి పెరుగుతుందని.. అందుకే ధోనిని మెంటార్‌గా ఎంపిక చేసింది. ఐపీఎల్ పరంగా చూసుకుంటే టీమిండియా జట్టులో ఉన్న టాప్ 10 ఆటగాళ్లలో ఆశించిన ప్రదర్శన కనబడలేదు. టీమిండియా కీలక స్పిన్నర్లుగా ఉన్న అశ్విన్, జడేజాలు కూడా అనుకున్నంత రాణించలేకపోయారు. ఇక టీమిండియా- పాకిస్తాన్ మధ్య జరగనున్న మ్యాచ్ చూసుకుంటే పాకిస్తాన్ నాకు ఫేవరెట్‌గా కనిపిస్తోంది. గత కొంతకాలంగా పాకిస్తాన్



జట్టు దుబాయ్ వేదికగా మ్యాచ్‌లు ఆడుతూ వస్తోంది. పేపర్‌పై టీమిండియా బలంగా కనిపిస్తున్నప్పటికీ ఆరోజు మ్యాచ్‌లో ఎవరు బాగా ఆడితే వారిదే విజయం అవుతోంది." అంటూ తన్వీర్ అహ్మద్ చెప్పుకొచ్చాడు. ఇక అక్టోబర్ 24న టీమిండియా, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190